క్లుప్తంగా

స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి చెందాలి

చీరాల టౌన్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు మొబైల్ బుక్ కీపింగ్‌ను నిర్వహించాలని వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం బి.సుబ్బారావు సూచించారు. బుధవారం మండలంలోని బుర్లవారిపాలెంలోని స్త్రీశక్తి భవనంలో వైఎస్సార్ వెలుగు పథకం, మండల సమాఖ్య సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. పొదుపు గ్రూపులు రుణాల చెల్లింపులో అలసత్వం వహించకూడదన్నారు. మండల సమాఖ్య ప్రతినిధులు, వీఓఏలు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్



పోలీసులు అదుపులోనికి తీసుకున్న జూదరులు

చినగంజాం: మండలంలోని మోటుపల్లి పంచాయతీ కృష్ణనగర్‌లో ఐదుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కె. సురేష్ తెలిపారు. కృష్ణనగర్‌లోని పేకాట శిబిరంపై దాడి చేసి వారి వద్ద నుంచి రూ. 2260 నగదు స్వాధీనం చేసుకొ వారిని కోర్టులో హాజరుపరచనున్నారు.

దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్ల అందజేత



దివ్యాంగ చిన్నారులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

ఇంకొల్లు (చినగంజాం): స్థానిక భవిత విద్యా కేంద్రంలో బుధవారం బోడావుల ఘనగిరి రావు ఆయన సోదరుడు రాజా జ్ఞాపకార్థం జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 30 మంది దివ్యాంగ విద్యార్థులకు రగ్గలను పంపిణీ చేశారు. కేక్‌ను కట్ చేసి స్వీట్, హాట్ అందజేశారు. అనంతరం పిల్లలకు, వారి తల్లిదండ్రులకు భోజనాలు ఏర్పాటు చేశారు. బోడావుల ఘనగిరిరావు, మండల విద్యాశాఖాధికారులు పీవీ రాఘవరావు, కె. శ్రీనివాస రావు, స్థానిక పాఠశాల హెచ్‌ఎం బీ హరే రామ్ రెడ్డి భవిత కేంద్రం ఉపాధ్యాయులు బి. వీరయ్య, ప్రసాద్, ఆయా, దివ్యాంగు చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోండి

అద్దంకి: ఉద్యోగుల బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు బుధవారం అద్దంకి తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయ పెడరేషన్ సభ్యులు జె. బాబు, పి. హరిబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పంగులూరులో 30వ నేత్రదానం

జె.పంగులూరు: రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో పంగులూరులో బుధవారం 30వ నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన షేక్ ఖాశింబి (80) వృద్ధాప్యంతో మృతి చెందింది. స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షుడు హనుమంతు రావు, సెక్రటరీ గుర్రం అంజనేయులు, డిస్ట్రిక్ట్ చైర్మన్ వీరరాఘవయ్య, మాజీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు ఖాశింబి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి నేత్ర దానం చేసేందుకు ప్రోత్సహించారు. కుటుంబ సభ్యులు అంగీకరించడంతో కాకాని శంకర్ కంటి వైద్య నిపుణులు కార్నియాలు సేకరించారు.

వైభవంగా కాళహస్తీశ్వరుని గ్రామోత్సవం



ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు గ్రామంలో జ్ఞాన ప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వరస్వామి గ్రామోత్సవాన్ని బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా కాళహస్తీశ్వరస్వామికి ముందుగా అన్నాభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు వచ్చి దర్శనం చేసుకుని కొబ్బరికాయలు కొట్టారు. తదుపరి స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. పురవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

ప్రతిభ గుర్తించేందుకే ఆడుదాం ఆంధ్ర

చీరాల: యువతీ, యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడంతో పాటు మెరికల్లాంటి క్రీడాకారులను తయారుచేసి ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర రూపొందించారని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. బుధవారం చీరాల నియోజకవర్గంలోని వేటపాలెం, చీరాల మండలాల్లో జరుగుతున్న పోటీలను ఎమ్మెల్సీ పరిశీలించి కిట్లు పంపిణీ చేశారు. క్రీడాకారులను ఉత్తేజ పరిచేలా కాసేపు ఆటలాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసేందుకు ఆడుదాం...ఆంధ్రా బాగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మైదానంలో విధిగా క్రికెట్, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోతుల సురేష్, ఎంపీడీవో నేతాజీ, ఈవోఆర్డీ మురళీబాపూజీ, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వేటపాలెం: స్థానిక బండ్ల బపయ్య హిందూ కళాశాల క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలను ఎమ్మెల్సీ పోతుల సునీత ప్రారంభించారు. రాష్ట్రంలో క్రీడాకారులను తీర్చి దిద్దడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. పోతుల సురేష్, ఎంపీడీఓ కె. నేతాజీ, జాండ్రపేట, బీబీహెచ్ హెచ్‌ఎంలు వెంకటరావు, బాలసుబ్రహ్మణ్యం, పీడీ బి. మురళి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కారంచేడు: గ్రామీణ ప్రాంతాల్లో యువతీ, యువకుల్లోని క్రీడా నైపుణ్యాలను, ప్రతిభను గుర్తించి వెలికి తీసేందుకే ప్రభుత్వం ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ పి. లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం కారంచేడులో డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు స్టేడియంలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ షేక్ ఖాశీం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ ఎన్. ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.



చీరాల: కిట్లను క్రీడాకారులకు అందిస్తున్న ఎమ్మెల్సీ సునీత, తదితరులు

జె.పంగులూరు: గత రెండు రోజులుగా మండలంలోని 14 సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఎంతో రసవతరంగా జరుగుతున్నాయి. బుధవారం మండల పరిధిలోని బూదవాడ సచివాలయంలో ఎంపీడీఓ రామాంజనేయులు పర్యవేక్షణలో క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలో 14 సచివాలయాల పరిధిలోని 316 టీములు పలు క్రీడలు ఆడుతున్నట్లు తెలిపారు. వాటిలో 172 పురుషుల జట్లు, 144 స్త్రీల జట్టు ఉన్నట్లు తెలిపారు. వచ్చే నెల 9 వరకు గ్రామ స్థాయిలో పోటీలు నిర్వహించి అనంతరం 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు.

యద్దనపూడి: క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి అన్నారు. జాగర్లమూడిలో రెండో రోజు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈఓఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచ్ ఎమ్మెలమ్మ, వీఆర్వో కాలేషావలి, పంచాయతీ కార్యదర్శి శరత్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బల్లికురవ: కొత్తూరు, నక్కబొక్కలపాడు సర్పంచ్‌లు హెచ్ అశ్వని టి. రామయ్య పలు పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్ క్రికెట్ పోటీల్లో టీంలు, ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. అంపైర్లుగా పాఠశాల పీడీలు గ్రామ పంచాయతీ సెక్రటరీలు, వీఆర్‌వోలు వ్యవహరించారు.



వేటపాలెం: క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ



రేణింగవరంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న సిబ్బంది



కొత్తూరులో కబడ్డీ పోటీల్లో తలపడుతున్న జట్లు



యద్దనపూడి: టాస్ వేసి క్రికెట్‌ను ప్రారంభిస్తున్న బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి అమ్మిరెడ్డి



వలపర్ల గరటయ్య కాలనీలో పర్యటిస్తున్న ఆమంచి, స్థానికులు

వలపర్ల సమస్యలపై ప్రత్యేక దృష్టి

మార్టూరు: మండలంలో పది వేల జనాభా కలిగిన అతి పెద్ద గ్రామమైన వలపర్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, నాయకులు అధికారులతో సమన్వయంతో కలిసి పని చేయాలని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. వలపర్లలో బుధవారం పర్యటించి స్థానికుల సమస్యల పరిష్కార చర్యలకై ఆదేశించారు. ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజులుగా ఇరువర్గాల మధ్య నలుగుతున్న డ్రెయినేజీ సమస్య గురించి విడివిడిగా సంప్రదింపులు జరిపి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఆమంచి సినిమా హాలు సెంటరులో ముస్లింలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న డ్రెయినేజీ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ తాళ్ళూరి బ్రహ్మయ్యను పిలిపించి పంచాయతీ కార్యదర్శితో కలిసి డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని, నిధుల కొరత రాకుండా తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు.

స్థానిక గరటయ్య కాలనీలో విద్యుత్తు, తాగు నీరు, డ్రెయినేజీ గురించి ప్రస్తావించారు. జగనన్న ఇళ్ళ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక ఆర్‌బీకే సెంటరులో సమస్యల పరిష్కరించాలని సూచించారు. పఠాన్ కాలేషావలి, సొసైటీ చైర్మన్ లోకనాథం, తగడా రామారావు, బిట్రా కోటి, రామారావు, అజీమ్, బడుగు సుధాకర్, జాషువా, మోషే, తవ్వా రవికుమార్, బాబూ నాయక్, అట్లూరి జెస్సి పాల్గొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికిఆ మంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాలనీ వాసులు సన్మానించారు. మాజీ డెయిరీ చైర్మన్ ఉప్పల పాటి చెంగలయ్య, అనిల్ పాల్గొన్నారు.

కరోనాపై అప్రమత్తంగా ఉండాలి

చినగంజాం: విద్యార్థులు కరోనా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని చినగంజాం వైద్యాధికారి ఎస్. విజయభాస్కర్ అన్నారు. బుధవారం మున్నంవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కరోనా వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్న కరోనా జేఎన్1 వేరియంట్ గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. కరోనా వ్యాధి లక్షణాలు, నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఉపాధ్యాయిని పి. హిమవంతేశ్వరి వివరించారు. జలుబు, పొడిదగ్గు, జ్వరం, తుమ్ములు, తలనొప్పి ఎక్కువగా ఉండటం, ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉందనిపించే లక్షణాలు కనిపిస్తే డాక్టర్‌ను సంప్రదించాలని ఉపాధ్యాయుడు ఎస్. నాగమల్లేశ్వర రావు తెలిపారు. వ్యాధి నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత, సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, సమాంతర దూరం పాటించడం వంటివి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించాలని, చేతులను శానిటైజ్ చేసుకోవాలని తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేతి రుమాలు వాడాలని, కరచాలనం చేయవద్దని, సమూహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు మాస్కులు అందజేశారు.



చినగంజాం: విద్యార్థులకు కరోనాపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

అద్దంకి అభివృద్ధికి కృషి



హనిమిరెడ్డికి స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పలుకుతున్న ప్రజలు

- బల్లికురవలో ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డి

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పై ఎంతో నమ్మకంతో అద్దంకి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధికి పాటు పడతానని అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పాణెం హనిమిరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, మండల, గ్రామ స్థాయి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే సచివాలయ వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని, అధికారులు ప్రజలకు అందుబాటుతో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. మండలంలో గ్రామాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్ లేకుండా యం బుక్ రికార్డింగ్‌తో క్లియర్ చేయాలన్నారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తాను అద్దంకిలోనే అందుబాటులో ఉంటానని తనను త్వరలో జరిగే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. బల్లికురవ వచ్చిన హనిమిరెడ్డికి మండల నాయకులు గ్రామాల వారీగా కార్యకర్తలు ప్రజలు బల్లికురవలో బ్రహ్మరథం పట్టారు. తాను గ్రామీణ ప్రాంతంలో అట్టడుగు స్థాయి నుంచి భగవంతుని అనుగ్రహంతో ఈ రోజు మంచి స్థితికి చేరారని ప్రజల్లో ఒకడిగా ఉంటూ మీకష్టాలన్నీ తీర్చుతానని తనను ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్ సీపీ రాష్ట నాయకులు వైవీ భద్రారెడ్డి, ఈదా శ్రీనివాసరెడ్డి ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, పార్టీ వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఇప్పల అయ్యప్పరెడ్డి, వల్లాపల్లి సొసైటి అధ్యక్షుడు మంచాల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ గుర్రం విజయలక్ష్మీ రంగారావు, కె. రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, ఎంపీడీవో బ్రహ్మయ్య, తహసీల్దార్ కె. రవిబాబు, ఐసీడీస్ సీడీపీవో సుమతి పాల్గొన్నారు.



బల్లికురవలో ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న హనిమిరెడ్డి

ఘనంగా ఆరుద్ర ముక్కోటి పూజలు



శివాలయంలో స్వామి వారి దర్శనం చేసుకుంటున్న భక్తులు

చినగంజాం: ఆరుద్ర ముక్కోటి పూజా కార్యక్రమాలు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గంగా పార్వతీ సమేత చిదంబరేశ్వరాలయంలో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ మూర్తులను నంది వాహనంపై ఉంచి ఆలయ ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం ద్వార దర్శనం ఏర్పాటు చేశారు, భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి హారతులు అందుకున్నారు. ఆలయ అర్చకులు రాము స్వామి వారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైఎస్సార్ సీపీలోకి వలసలు



వైఎస్సార్ సీపీలో చేరిన చింతపల్లిపాడ ఎస్సీ కాలనీ వాసులు

యద్దనపూడి: మండలంలోని యనమదల గ్రామ పంచాయతీలోని చింతపల్లిపాడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 34 కుటుంబాలు బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరాయి. నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు పార్టీకండువా కప్పి ఆహ్వానించారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. వైస్ ఎంపీపీ ఐమాల శాంసన్, నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, దగ్గుబాడు సర్పంచ్ గేరా రవీంద్రానాద్ ఠాగూర్, యనమదల సర్పంచ్ రాయి పృధ్వీరాజ్, ఉప సర్పంచ్ ఐమాల గంగయ్య, చిలుకూరి కృష్ణయ్య, జంపని రాజేష్, ఐమాల చిన్న తిరుపతయ్య, అట్లూరి నాగేశ్వర రావు, నతానియేలు, అమర్తలూరి కోటయ్య, గడ్డం పుల్లారావు, దుడ్డు సుబ్బారావు, వీరయ్య, జయమణి, మున్నంగి వీరయ్య పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాలతో ప్రతి ఓటరు విధిగా ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో పి.సరోజిని ఆధ్వర్యంలో బుధవారం ఈపురుపాలెం పద్మనాభునిపేట పోలింగ్ కేంద్రాల్లోని ఓటర్లుకు ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ పనితీరుపై అవగాహన కల్పించారు. కొద్దినెలల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటరు ఓటు వేసే ఈవీఎంలు, వీవీ ప్యాడ్ పనితీరుపై ఎన్నికల సిబ్బంది ఓటర్లుకు అవగాహన కల్పించారు. ఏఎస్‌వో రామకృష్ణ, ఆర్ఐ శేఖర్, వీఆర్వో శ్రీనివాసరావు ఉన్నారు.

అర్జీల విచారణ నిష్పక్షపాతంగా చేయాలి

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. బుధవారం మాట్లాడుతూ చీరాల అర్బన్, రూరల్ మండలంలో విచారణ చేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ పి.సురేష్ కుమార్, పట్టణ, రూరల్ మండలాల ఆర్‌ఐలు డి.అర్జున్, సీహెచ్. శేఖర్, వీఆర్వోలున్నారు.



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న ఎన్నికల సిబ్బంది

పొగమంచు పొగా..

పర్చూరు (చినగంజాం): పర్చూరులో బుధవారం ఉదయం పొగమంచు పూర్తిగా కమ్మేసింది. ఉదయం 8 గంటల వరకు మంచు పర్చూరు ప్రాంతాన్ని వదలకుండా పడుతూనే ఉంది. వాహనదారులు తమ వాహనాలు హెడ్‌లైట్లు వేసుకొని నెమ్మదిగా రాకపోకలు సాగించారు. వ్యవసాయ పనులకు వెళ్ళే రైతులకు, రైతుకూలీలకు సైతం ఇబ్బంది కలిగింది.



హెడ్‌లైట్లు వేసుకొని వెళుతున్న వాహనాలు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

అద్దంకి రూరల్: బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పరిమళ ఫౌండేషన్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, ఏజీపీ యర్రమోతు రమేష్ బాబు సహకారంతో బుధవారం బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎస్. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కోవి శ్రీనివాస రావు, ఎం. శ్రీనివాసరావు, దామా నాగేశ్వరరావు, పి. శంకరరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.



అద్దంకి: స్టడీ మెటిరియల్ అందజేసిన బీవీ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ మేడం రమణ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

అద్దంకి రూరల్: ప్రకాశం జెడ్పీ చైర్మన్ వెంకాయమ్మ ఆధ్వర్యంలో అద్దంకిలోని ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థినులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బీవీ కృష్ణారెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్ మేడం రమణ గోపాల్‌రెడ్డి స్టడీ మెటీరియల్ అందజేశారు. హెచ్‌ఎం కె. శ్రీనివాసరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పేరం సుధాకరరెడ్డి, సుంకర శ్రీదేవి, మండవ నాగేశ్వరరావు, బెంజిమన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ

గుడ్లూరు క్షయ వ్యాధితో బాధ పడుతున్న 12 మంది వ్యాధిగ్రస్తులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మారుతీరావు బుధవారం పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారుతీరావు మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నయమవుతుందన్నారు. మందులు వాడుతున్న క్షయవ్యాధి గ్రస్తులు పోషకాహార లేమితో ఇబ్బందులు పడకుండా ఉండటానికి ప్రభుత్వం వారికి ప్రతి నెలా పోషక విలువలున్న ఆహారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కరరావు, కావలి టీబీ యూనిట్ వైద్య సిబ్బంది షరీఫ్, సుల్తాన్‌బాషా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గుడ్లూరు పీహెచ్‌సీలో టీబీ రోగులకు పోషకాహార కిట్లు అందిస్తున్న మారుతీరావు

జరుగుమల్లి: కుష్టును సామాజిక సమస్యగా చూడాలని జరుగుమల్లి పీహెచ్‌సీ సూపర్‌వైజర్ పి.వెంకటేశ్వరరావు సూచించారు. జరుగుమల్లి బీసీ కాలనీలో వైద్య సిబ్బందితో కలిసి కుష్టు బాధితుల గుర్తింపు సర్వేలో పాల్గొన్నారు. చర్మం పై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం తదితర లక్షణాలు ఉన్న వారు పీహెచ్‌సీలో పరీక్ష చేయించుకోవాలని సూచించారు.